రూ.52 లక్షలు కాజేసిన.. మనూ ఉద్యోగిపై కేసు

శేరిలింగంపల్లి: అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి రూ.52 లక్షలు కాజేసిన ఉర్దూ యూనివర్సిటీ ఉద్యోగిపై కేసు నమోదైంది. రాయదుర్గం పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో జూకీర్ హుసేన్ కాంట్రాక్టు ఉద్యోగిగా చేరాడు. మనూ బడ్జెట్ విభాగంలో పనిచేస్తున్న అతడు.. అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి రూ.52 లక్షలు తన ఖాతాలో జమ చేసుకున్నాడు. మనూ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన ఆడిట్‌లో జూకీర్ హుసేన్ చేసిన అవకతవకలను అధికారులు గుర్తించి, అతడిని విధుల నుంచి తొలగించి, రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు జూకీర్ హుసేన్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

తినే దోసలో బొద్దింక

ఎల్బీనగర్ సింధూర ఈస్ట్ కోర్టుపై ఫుడ్‌సేఫ్టీ చర్యలు

సిటీబ్యూరో, సెప్టెంబరు 2 (నమస్తే తెలంగాణ): ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఫుడ్ ఎస్టాబ్లిష్‌మెంట్లపై జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ, వైద్యారోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లతో పాటు సూపర్‌మార్కెట్లు, ఐస్ క్రీం పార్లర్లు.. ఇతర వాటిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నది. ఇందులో భాగంగానే ఎల్బీనగర్‌లోని రాఘవేంద్రనగర్ సింధూర ఈస్ట్ కోర్టుపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం చర్యలు తీసుకున్నారు. కస్టమర్ దోస తినే సమయంలో బొద్దింక వచ్చిందని ఫిర్యాదు చేయడంతో.. రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నాణ్యతాప్రమాణాలు పాటించలేదని గుర్తించి.. చర్యలు తీసుకున్నారు.

నగల దుకాణాలే లక్ష్యంగా మోసాలు

ఘరానా మోసగాడి అరెస్టు .. రూ.84 లక్షల నగలు సీజ్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 2 (నమస్తే తెలంగాణ): సులభంగా డబ్బు సంపాదించేందుకు నగల దుకాణాలే లక్ష్యంగా చేసుకుని.. చెల్లని చెక్కులతో రూ.2 కోట్లకు పైగా టోకరా వేసిన ఓ ఘరానా మోసగాడిని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.84 లక్షల విలువజేసే నగలు, డైమండ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్ కథనం ప్రకారం.. గండిపేట ప్రాంతానికి చెందిన గుంటి సుమన్ (43) వ్యాపారి. 2019లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి ప్రవేశించిన సుమన్‌కు పాతబస్తీ శాలిబండకు చెందిన అజయ్‌కుమార్ సోనీ, రఘుతో పరిచయం ఏర్పడింది. ఈ ముగ్గురు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. కానీ, వీరికి ఆశించిన లాభాలు రాకపోవడంతో సుమన్, అతడి భార్య తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. దీంతో ఎలాగైనా డబ్బు సంపాదించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌కుమార్ సోనీ, రఘు కలిసి రమాదేవి అనే మహిళను సుమన్‌కు పరిచయం చేశారు. అంతేకాకుండా.. రూ.2 కోట్లు పెట్టుబడిగా పెడితే షార్ట్‌ఫిల్మ్స్ ద్వారా రమాదేవి రెట్టింపు లాభాలు అందిస్తుందని చెప్పారు. దీంతో ఎలాగైనా అమాయక ప్రజలను మోసగించి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించాలని పథకం రచించారు. సుమన్ గూగుల్ సెర్చ్ ద్వారా నగరంలోని పేరున్న పలు నగల దుకాణాల ఫోన్ నంబర్లను సేకరించాడు. అనంతరం ఆయా నగల దుకాణాలకు ఫోన్లు చేసి లేటెస్ట్ జ్యువెల్లరీస్ నమూనాల ఫొటోలను తనకు పంపాల్సిందిగా కోరాడు. ఈ క్రమంలో అత్యంత ఖరీదైన నగలను ఎంపిక చేసుకుని, వాటిని హోమ్ డెలివరీ చేయాలని నగల దుకాణాల సిబ్బందికి సూచించేవాడు. అతడి మాటలు నమ్మిన సిబ్బంది సుమన్ సూచన మేరకు ఖరీదైన నగలను అతడి ఇంటికి వెళ్లి హోమ్ డెలివరీ చేశారు. నగలు తీసుకున్న నిందితుడు బ్యాలెన్స్ లేని, మూసివేసిన బ్యాంక్ చెక్కులను నగల దుకాణాల సిబ్బందికి ఇచ్చేవాడు. ఆ తరువాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడమే కాకుండా.. మకాం మారుస్తూ తప్పించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే లింగంపల్లిలోని సాయి సీతా జ్యువెల్లర్స్, శ్రీసాయి జ్యువెల్లర్స్, శ్రీ సత్యనారాయణ జ్యువెల్లర్స్, పంజాగుట్టలోని నివి గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెల్లర్స్, చార్మినార్‌లోని శ్రీ వేంకటేశ్వర జ్యువెల్లర్స్, బంజారాహిల్స్‌లోని టిబరు మాల్ జ్యువెల్లర్స్ నుంచి సుమారు రూ.2 కోట్ల ఖరీదు చేసే నగలు తీసుకుని మోసగించాడు. బాధితుల నుంచి ఫిర్యాదులందుకున్న పోలీసులు.. రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందాన్ని రంగంలోకి దింపారు. ఎస్ఓటీ పోలీసులు ఎట్టకేలకు సుమన్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.84 లక్షల విలువ చేసే 736 గ్రాముల బంగారం, డైమండ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై ట్రై పోలీసు కమిషనరేట్ల పరిధిలోని పలు ఠాణాల్లో కేసులు ఉన్నాయని డీసీపీ తెలిపారు.

అండర్ గ్రౌండ్ కేబుల్ కాపర్ వైర్ చోరీ

14 మంది ముఠా సభ్యుల అరెస్టు
బీఎస్ఎన్ఎల్ ఫిర్యాదుతో బయటపడ్డ బండారం..
వివరాలు వెల్లడించిన డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 2: సెల్‌ఫోన్ టవర్లకు అండర్ గ్రౌండ్ నుంచి వేసే విలువైన కాపర్ కేబుల్ వైర్లను దొంగిలించిన 14 మంది ముఠా సభ్యులను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి 10 లక్షల విలువ చేసే 120 కిలోల కాపర్ వైర్, ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్‌లోని నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన పలువురు హయత్‌నగర్‌లోని జంజారా కాలనీలో నివాసముంటూ అండర్ గ్రౌండ్ కేబుల్ వైర్ బిగించే కూలీలుగా పని చేస్తున్నారు. వీరిలో వల్లపు వినోద్ (27), బండారి వీరన్న (30), వేముల శ్రీను (22), గుంజ రాములు (23), వేముల రాజేశ్ (19), గోగుల వినోద్ (35), వేముల ఏసు (35), వేముల నాగరాజు (26), వల్లపు వినయ్ (19), వేముల శ్రీను అలియాస్ శ్రీను (35), వేముల సైదులు (30), గుంజ కృష్ణ (42), బండి ప్రవీణ్ (21), ఒంటిపులి రాంబాబు (25) కలిసి నగరంలోని ఆయా ప్రాంతాల్లో పలు కంపెనీల ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకొని అండర్ గ్రౌండ్ కేబుల్ వైర్‌ను ఏర్పాటు చేస్తుంటారు. రెండేండ్లుగా ఈ ముఠా సభ్యులు అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేబుల్ వైర్‌ను దొంగతనం చేస్తున్నారు. దీంతో వీరిపై బోయిన్‌పల్లి, కార్ఖానా, అబ్దుల్లాపూర్‌మెట్, కుషాయిగూడ పోలీసు స్టేషన్ల పరిధిలో కాపర్ వైర్లు దొంగిలించినట్లు కేసులు నమోదయ్యాయని డీసీపీ వెల్లడించారు.

బీఎస్ఎన్ఎల్ ఫిర్యాదుతో..

బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ సమీపంలో ఉన్న నాలా వద్ద ఈ ముఠా సభ్యులు బీఎస్ఎన్ఎల్ సంస్థకు చెందిన అండర్ గ్రౌండ్ కేబుల్ కాపర్ వైర్‌ను చోరీ చేశారు. దీంతో ఈ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయి. సంస్థ ప్రధాన కార్యాలయానికి ప్రజల నుంచి ఫిర్యాదులొచ్చాయి. వెంటనే సంస్థ ప్రతినిధులు, సిబ్బంది ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా.. అండర్ గ్రౌండ్‌లో ఉన్న కేబుల్ కాపర్ వైర్లు చోరీకి గురైనట్లు గుర్తించారు. గతనెల 13న బీఎస్ఎన్ఎల్ ప్రతినిధులు బోయిన్‌పల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. స్థానికంగా ఉన్న సుమారు 200 సీసీ కెమెరాలను పరిశీలించి, ఒక ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. ఆ వాహనం నంబర్ ఆధారంగా ముఠా సభ్యులను గుర్తించారు.

ఎవరికీ అనుమానం రాకుండా...

పలు కంపెనీల ద్వారా అండర్ గ్రౌండ్ కేబుల్ వైర్లను బిగించే పనులకు కాంట్రాక్ట్‌ను ఈ ముఠా సభ్యులు ఒప్పంద కుదుర్చుకుంటారు. ఎక్కడైతే వీరు కాపర్ వైర్లను బిగించారో.. అక్కడే వైర్లు దొంగిలించారని పోలీసుల విచారణలో తేలింది. ఎవరికీ అనుమానం రాకుండా ఈ ముఠా సభ్యులు ఆయా కంపెనీలకు సంబంధించిన దుస్తులనే ధరించి.. కేబుల్ వైర్లను దొంగిలించి.. అక్కడి నుంచి వెళ్లిపోతారు. దొంగిలించిన కేబుల్ వైర్‌ను హయత్‌నగర్‌కు చెందిన కేతావత్ రమేశ్ నాయక్ (33), పెద్దఅంబర్‌పేట నివాసి సత్య నారాయణ (58)కు విక్రయించి, సొమ్ము చేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ ముఠా సభ్యుల్లో ప్రధాన నిందితుడు రమేశ్ సహా మరో ఇద్దరు నిందితులు వినోద్, మహేశ్ పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. ఈ ముఠా సభ్యులు తాడ్‌బంద్ సమీపంలో అనుమానాస్పదంగా ప్యాసింజర్ ఆటో, ఒక ద్విచక్రవాహనంపై తిరుగుతుండగా బోయిన్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. చేసిన నేరాన్ని అంగీకరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ పి.అశోక్ కుమార్, బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణ రెడ్డి, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ బి.సర్దార్ నాయక్, ఎస్ఐలు బి.తుల్జారాం, క్రైం సిబ్బంది అనిల్ కుమార్, రమేశ్, మురళి, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన దొంగల అరెస్ట్

16 వాహనాలు స్వాధీనం

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

మియాపూర్, సెప్టెంబర్ 2: పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఐదుగురిని సోమవారం మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ దుర్గా రామలింగ ప్రసాద్ కథనం ప్రకారం.. మియాపూర్ హఫీజ్‌పేట ప్రాంతానికి చెందిన షేక్ అబ్బుతాలీబ్ (21), అబ్దుల్ రియాజ్(20), రాత్లావత్ మహేశ్ (19), సూర్యవంశీ జోషువా(19), సలాం బిన్ అలీ తిమిమి (24) ఫ్లవర్ డెకరేషన్, ఎలక్ట్రిషియన్ సహా వివిధ వృత్తుల్లో ఉన్నారు. జల్సాలకు అలవాటు పడ్డ వీరు సులభంగా డబ్బులు సంపాదించాలన్న దురాశతో దొంగతనాలు మొదలుపెట్టారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 16 ద్విచక్ర వాహనాలు, వాటితో పాటు సెల్‌ఫోన్లను దొంగిలించారు. బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన క్రైం విభాగం పోలీసులు.. సోమవారం నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. ఇందులో సలాం బిన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన మరో ఇద్దరికి నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వాహన దొంగలను చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన క్రైం విభాగం సిబ్బందిని డీసీపీ, ఏసీపీ ఇతర అధికారులు అభినందించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

జలమండలిలో 13 మంది ఉద్యోగులు పదవీ విరమణ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 2 (నమస్తే తెలంగాణ): జీవితంలో పదవీ విరమణ అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. జలమండలి పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు జనరల్ మేనేజర్లు సహా 10 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఎండీ అశోక్‌రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జలమండలి లాంటి అత్యవసర సేవల విభాగంలో పనిచేసిన వారికి కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం తక్కువగా ఉంటుందని ఎండీ అశోక్‌రెడ్డి అన్నారు. జలమండలిలో సుదీర్ఘంగా సేవలందించి పదవీ విరమణ పొందిన అందరూ భవిష్యత్తులో మరింత సంతోషంగా జీవించాలని ఈడీ మయాంక్ మిట్టల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరుణోదయకాలనీలో దొంగల బీభత్సం

4తులాల బంగారం, రూ. 50వేల నగదు చోరీ

జవహర్‌నగర్, సెప్టెంబర్ 2: అరుణోదయకాలనీలో దొంగలు బీభత్సం సృష్టించారు. జవహర్‌నగర్ డీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. అరుణోదయకాలనీలో ఆంజనేయులు కుటుంబం నివసిస్తున్నది. ఆంజనేయులుకు సైనిక్‌పురిలో కూడా మరో ఇల్లు ఉండటంతో ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి అక్కడికి వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా.. ఇంటి తలుపులు పగులగొట్టి కనిపించాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా.. బీరువాలో దాచిన నాలుగు తులాల బంగారం, రూ. 50వేల నగదు కనిపించలేదు. దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. సీసీ పుటేజ్, హార్డ్‌డిస్క్‌ను కూడా దొంగలు పగులగొట్టి వెంట తీసుకెళ్లారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులు జవహర్‌నగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఐ తెలిపారు.

19న మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

అనుమతి కోరుతూ..
సీపీకి జులూస్ కమిటీ వినతి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 2 (నమస్తే తెలంగాణ): మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఈ నెల 19వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మర్కజి మిలాద్ జులూస్ కమిటీ సోమవారం నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించింది. శాంతియుతంగా ర్యాలీ నిర్వహించేందుకు పూర్తి సహకారం ఉంటుందని కమిటీ సభ్యులకు సీపీ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మెహ్రా తదితర అధికారులు ఉన్నారు.

బాలికపై లైంగిక దాడి.. యువకుడి రిమాండ్

మన్సూరాబాద్: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ యువకుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ గుంటి జంగయ్య కాలనీలో ఉంటున్న శ్రీకాంత్ (20) దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ బియ్యం షాపులో పని చేస్తున్నాడు. అదే కాలనీకి చెందిన బాలిక (17)ను ఇటీవల పరిచయం చేసుకున్నాడు. ప్రేమిస్తున్నానంటూ నమ్మించి.. సదరు బాలికను ఆదివారం తన గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. జరిగిన ఘోరాన్ని బాలిక కుటుంబసభ్యులతో చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సోమవారం శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి

అక్కకు తీవ్రగాయాలు

మేడ్చల్, సెప్టెంబర్ 2: రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా, అక్కకు తీవ్ర గాయాలయ్యాయి. మేడ్చల్ పోలీసుల కథనం ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన దుర్గాప్రసాద్ (25), నాగలక్ష్మి అక్కా తమ్ముళ్లు. మేడ్చల్ పట్టణంలోని పాత గ్రామ పంచాయతీ భవనంలో నివాసముంటున్నారు. ఇద్దరు రిలయన్స్ కంపెనీలో పని చేస్తున్నారు. సోమవారం ఉదయం వీరు ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయల్దేరారు. జాతీయ రహదారిపై వెళ్తుండగా.. సీజన్స్ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో నాగలక్ష్మి, దుర్గా ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దుర్గా ప్రసాద్ మృతి చెందాడు. నాగలక్ష్మి కాలు నుజ్జునుజ్జయ్యింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిజాయితీ, నిబద్ధతతో పనిచేయండి

గణేశ్, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా సిటీ ఎస్ఐల సమావేశంలో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 2 (నమస్తే తెలంగాణ): పోలీస్ శాఖలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖ పరపతిని ప్రజల్లో మరింత పెంచాలని సబ్ ఇన్‌స్పెక్టర్లకు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ వరుసగా రావడంతో నగర పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో సీపీ, ఇతర ఉన్నతాధికారులు సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. డిపార్టుమెంట్‌లోకి వచ్చిన యువ ఎస్సైలకు ఎంతో భవిష్యత్తు ఉన్నదని, మరెన్నో ఏండ్లు పోలీస్ శాఖలో సేవలందించాల్సి ఉన్నదన్నారు. ఈ సమయంలో ప్రతి ఒక్క అధికారి మంచి అలవాట్లను అలవాటు చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో కచ్చితత్వం, నిజాయితీ, విలువలతో కూడిన విధి నిర్వహణ, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించడం, ప్రజల పట్ల గౌరవంతో ఉండి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింతగా పెంచేలా పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం చాలా కీలకమన్నారు. రానున్న గణేశ్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రజలతో పాటు ఆయా శాఖలను సమన్వయం చేసుకోవాలని సీపీ సూచించారు. సమావేశంలో అదనపు సీపీలు విక్రమ్ సింగ్ మాన్, విశ్వప్రసాద్, జాయింట్ సీపీ గజారావు భూపాల్, డీసీపీలు శిల్పవల్లి, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★పోయిన వస్తువు దైవశక్తితో కేవలం సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

TRAINING

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044. NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331743

PLOT FOR SALE

★కలినంగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

PLOT FOR SALE

★రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని మస్కతి వెనుక 189 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సాగర్ హైవే నుండి జస్ట్ 1 కిలోమీటర్. Ph: 9703084403. NT-331731

★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566. NT-336711

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

LAND FOR SALE

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. NT-326226

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

WANTED

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9908305232. NT-333110

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ప్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★I, KOSHETTY SIRISHA (OLD NAME) R/o. HNo. 1-2-410/1/1, DOMALGUDA, MUSHEERABAD, HYDERABAD - 500029, TS, changed my name as KOSETTY SIRISHA W/o. KOSETTY SRINIVAS. [TT-333111]

★I, KOSHETTY SRINIVAS (OLD NAME) R/o. H.No. 1-2-410/1/1, DOMALGUDA, MUSHEERABAD, HYDERABAD - 500029, TS. Changed my name as KOSETTY SRINIVAS S/o. KOSETTY VENKATA NARAYANA. [TT-333111]

★I, KOSHETTY SHREYA (OLD NAME) R/o. H.No. 1-2-410/1/1, DOMALGUDA, MUSHEERABAD, HYDERABAD - 500029, TS. Changed my name as KOSETTY SHREYA D/o. KOSETTY SRINIVAS. [TT-333111]

★I, SAPPIDI ARUNDHATHI DEVI, W/o. BHEEMIDI RAMESH REDDY, R/o. H.No. 17-1-382/SN/19, Srinivas Nagar Colony, Near JSR Sports Club, Saidabad, Hyderabad - 500059, Telangana, Changed my name as BHEEMIDI ARUNDATHI [TT-334708]

★I, LINGALA NAVYAREDDY, W/o. SUDULA SAI RAJ VIVEK REDDY, Occ: Pvt. Employee, age: 31yrs, R/o. H.No.9-5-302, Raji Reddy Nagar, Champapet, Hyd-500079, I Have Changed my Name NAVYAREDDY SUDULA To Lingala Navya Reddy For All Record Purposes. [TT-334708]

★I, Maturi Tulasi Naga Sri Lakshmi Savitri W/o. Maturi Ravindra Nath R/o A-block, Flat 517, Gayatri Classic Apartment, Serilingampalli, Ranga Reddy District, Hyderabad 500019 have changed my name to Maturi Lakshmi Tulasi for all purposes. NT-11825

★I, MOHAMMED MIR HAFEEZ ALI R/o H.no: 11-2-939/2, Habeeb Nagar Nampally, Hyderabad-500001 hereby change my son's name MULHID MOHAMMED MIR HAFEEZ passport bearing no.P4486448 to MUEED MOHAMMED MIR HAFEEZ for All future Purposes. NT-335104

LOST

★I, A. SHANKAR RAO S/o A. HANMANTHA RAO, R/o.